# చక్కటి ప్రణాళికతో విద్యా బోధన



జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి.

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర ప్రభుత్వం విద్యా కు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కంది మండలం, కంది,కాశీపూర్ , చెర్లగూడెం, గ్రామంలోని, మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల్లో సామూహిక అక్షరాభ్యత కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అక్షరాభ్యాసం చేయించారు . అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వా పాఠశాలల్లో నిపుణులైన



ఉపాధ్యాయులతో చక్కటి ప్రణాళికతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం జరుగుతుందని అన్నారు . ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు . తల్లిదండ్రులు తప్పని సరిగా పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల కే బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లా లో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు , ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందనితెలిపారు . పాఠశాలల్లో పనులతో పాటు, విద్యార్థులకు యూనిఫార్మ్ ను మహిళా సంఘాల ద్వారా కుట్టించే ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పాఠశాల పనులలో అందర్నీ భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

వివరాలు 2లో

## పెండింగ్ ధరణి సమస్యల...

# పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ

: సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

- ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- సబ్ రిజిస్టర్ కార్యాలయానికి భవనం లేదా భూమి కేటాయింపు
- పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్ర్స
- ప్రత్యేక కార్యాచరణ ద్వారా పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశాలు.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ:: సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి అని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి భవనం లేదా భూమి కేటాయింపు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్ర్స ప్రత్యేక కార్యాచరణ ద్వారా పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

వివరాలు 2లో




## బాడి బాటలో

# ఎమ్మెల్యే...!



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ రాజారాం తండాలో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిచిన బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమన్నీ ప్రారంభించారు. అనంతరం శాసన సభ్యులు పాఠశాల సిబ్బంది తో పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలల్ని విజవంతం చేద్దామని దానికోసం ఎలాంటి సహకారం కావాలన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు శాసన సభ్యులు అధికారులతో కలిసి పిల్లకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్మ్ అందజేయడం జరిగింది అనంతరం సరదాగా పిల్లలతో కింద కూర్చుని ముచ్చటించి వారికి కొన్ని ప్రశ్నలు అడిగారు కొంత మంది పిల్లలతో అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎండిఓ సత్తయ్య ఎంఈఓ శంకర్ ఎమ్మార్వో విద్యాసాగర్ డిఎల్పిఓ సంజీవ్ రావ్ ఐకేపీ ధనరాజ్ ప్రధానోపాధ్యాలు సంగీత సర్పంచ్ పల్లవి పరుశురాం మాజీ ఎంపీపీ నాగన్న చిరు నాయక్ విట్టల్ గివింద్ గ ం గా ంా ం ఉపాధ్యాయ ు ు లు నాయకులు కార్యకర్తలు త ది త ర ు లు పాల్గొన్నారు.






# చక్కటి ప్రణాళికతో విద్య బోధన



మొదటిపేజీ తరువాయి...
ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోధన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో కల్పించిన వసతులు, నాణ్యమైన విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ తరగతి గదులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తరచూ తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థులకు అందిస్తున్న బోధన, విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభను వివరించాలని తెలిపారు.పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవులు పెట్టి బడికి సెలవులు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని ,పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని అన్నారు. పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ,తహసీల్దార్ విజయలక్ష్మి , ఉపాధ్యాయురాలు సద్గుణ ఎంఈఓ వెంకటనర్సింలు , సి ఎమ్ ఓ వెంకటేశం ,మండల నోడల్ అధికారి జోగప్ప, అమ్మఆదర్శపాఠశాల కమిటీ ఛైర్మన్ , ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు డిజిటల్ ప్లేట్ పంపిణీ చేసిన అనిల్ చారి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో శుక్రవారం నాడు రోజు బడిబాట కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక పాఠశాల సింగీతం లో కొత్తగా ఒకటవ తరగతి లో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన వి అనిల్ చారి విద్యార్థులకు ఉచిత డిజిటల్ స్లేట్ లు అందించడం జరిగింది. విద్యార్థులు శుభాకాంక్షలు తెలిజేసి మంచిగా చదుకోనీ ఉన్నత శిఖరాలు అధిరోహించలి అని తెలియజేయడం జరిగింది.. కార్యక్రమం లో పాఠశాల ప్రదనొప్యాయులు ఖజామియ మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ ప్రభాకర్ ఏం.డి రఫీక్,రాజు కుర్మ, సిద్దమ్మ, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడులలో సుశిక్షితులైన ఉపాధ్యాయుల చే బోధన

చేగుంట: మేజర్ న్యూస్:-ప్రభుత్వ బడులలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత బోధించడం వల్ల విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కర్నాల్ పల్లి ,పొలంపల్లి ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ, సిద్ధి రాములు లు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చిన్నారి విద్యార్థిలకు నిర్వహించారు. చిన్నారులకు పలక, బలపం అందజేసి అక్షరాలను దిద్దించారు. ఐదు సంవత్సరాలు నిండిన అంగన్వాడి చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, సిద్ధిరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దబడ్డాయని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సక్రమంగా వినియోగించుకుంటే, పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాల అనగానే చిన్నచూపు చూడడం ప్రజలు మానుకోవాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల బట్టలు, మధ్యాహ్న భోజనం,

రాగి జావ అందించడంతోపాటు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన గ్రంథాలయ పుస్తకాలు సైతం పాఠశాలలలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు కవిత, సంపత్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మాధవి, సుమలత, భాగ్యమ్మ అంగన్వాడీ టీచర్ మమత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి సమస్యల...

# పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి...
శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల ,కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల ,మెదక్ సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు మార్చ్ ఒకటి నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసిల్దార్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జి.ఎల్.ఎం, టి.ఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు.ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలన్నారు.ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని తహసీల్దార్లు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఏవో యూనస్, తాహాసిల్దార్లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## తూప్రాన్‌లో పీస్ కమిటీ సమావేశం

### డిఎస్పి వెంకట్ రెడ్డి



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ పోలీస్ స్టేషన్లో సోమవారం బక్రీద్ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సోదరభావంతో మెలిగి ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. పండుగలు జరుపుకోవాలి. అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్ఐ లు శివానందం, ఎస్సై కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో జరిగిన కరాటే పోటీల్లో భారత్ పథకాలను అందించిన షైక్ ఖలీల్

## భారత్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన ఖలీల్‌కు ప్రముఖుల ప్రశంశలు







ఆల్వాల్, మేజర్ న్యూస్ :పోటిల్లో నేడు దేశం లో పెరుగుతున్న, నేరాలు ఘోరాలు నిత్యకృత్యాలుగా మారుతున్నాయి. పట్టపగలే బహిరంగంగా దారుణ హత్యలు,వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళల పై మానభంగాలు, మర్డర్లు ప్రసారం మాధ్యమాల్లో రోజూ చూస్తూనే ఉన్నాము. వీటిని నియన్త్రించాలంటే పోలీస్ వ్యవస్థ ఒక్కదానితోనే సాధ్యం కాకపోవచ్చు. ప్రతి ఒక్కరు స్వీ య రక్షణకు అవసరమగు కట్టేసాము, మార్షల్ ఆర్ట్స్ లో నైన్యం పెంపొందించుకుంటే కొంతలో కొంతవరకైనా దాడులనుండి ఆత్మ రక్షణ చేసుకువచ్చన్నది వాస్తవం అన్నది మనం గ్రహించాలి. బాల్యం నుండే పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ కరాటే వంటి విద్యలను నేర్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా ఆడపిల్లలకు ప్రతి తల్లి తండ్రి వారికి ఆత్మ రక్షణకు చదువుతో పాటు ఇలాంటి విద్యలో కుడా శిక్షణ ఇప్పించాలి. ప్రభుత్వాలుకూడా ఈ విషయం లో శ్రద్ధ చూపి ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల్లో మార్షల్ ఆర్ట్స్ విధిగా నేర్పించేందుకు శిక్షకులను ఏర్పాటు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలి.ఆ మేరకు పై అధికారుల నిరంతర పర్యవేక్షణ పాఠశాలలపై ఉండేలా చూడాలి. అయితే మన పాఠశాలల్లో చాలా తక్కువ సంఖ్యలో ఈ శిక్షణ ఇస్తున్నాయి.

ప్రతి మనిషికి వ్యాయామా విద్యలు, క్రీడలు, శారీరక దారుఢ్యం తో పాటు ఆరోగ్యము కూడా పెంపొందుతుందన్న విషయం మరిచిపోవద్దు.
మార్షల్ ఆర్ట్స్ లో ప్రావిన్యం సాధించాలంటే కఠోర పరి శ్రమ అవసరం. ఈ. విద్యలో మన భారత దేశం పేరును అంతర్జాతుయా స్థాయిలో నిలిపిన ఆల్వాల్, మచ్చబోల్లారం, మల్కాజ్గిరి జిల్లాకు చెందిన షైక్ ఖలీల్ అభినందనీయుడు.
ఇటీవల మలేషియా లో జరిగిన 2024,20 వ ఇంటర్నేషనల్ ఫైనల్ మ్యాచ్ లో బంగారు, వెండి పథకాలను సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ పేరును నిలిసారు. ఆల్వాల్ మచ్చబోల్లారానికి చెందిన షైక్ దస్త గిరి కుమారుడు షైక్ ఖలీల్ శిక్షకులు నాగరాజు శిక్షణలో మంచి ప్రావిణ్యం సాధించారు.అంతర్జాతీయ స్థాయి లో మలేషియా లో నిర్వహించిన పోటిల్లో 20 దేశాలు పాల్గొనగా అందులో 12 దేశాలు సెమీ ఫైనల్ కు రాగా కేవలం 4దేశాలు ఫైనల్ కు రావడం జరిగిందని, ఫైనల్లో సింగపూర్, నేపాల్, కొరియా, భారత్ తలపడగా మొదటి బహుమతి బంగారు పథకం, స్ప్రింగు లో రెండవ స్థానం ల్ నిలిచి వెండి పథకాన్ని సాధించి భారత్ దేశం ఖ్యాతిని దిగంతాలకు చాటిన ఖలీల్ భారత్ జాతి యావత్తు గర్వించదగ్గ విషయం. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలి

- ప్రతిభ ప్రదర్శనకు ఇదొక వేదిక - పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి
- జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి 400 మంది పిల్లలు హాజరు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహ దప డాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. శారీరకంగా వికలాంగులైన పిల్లల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవో దయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చి బౌలి లోని జేఎన్‌వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ గురించి పెద్దగా అవగాహన లేదన్నారు. మీలో ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. మీకు కావలసిందల్లా ఒక వేదిక అన్నారు. ఆ వేదిక ఇదన్నారు. ఈ శిబిరాన్ని మీలో ఉన్న ప్రతిభకు సాన పెట్టడానికి ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్‌లలో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మధ్య అనుబంధం పారా-స్పోర్ట్స్ రంగంలో ఎనలేనిదన్నారు. దీనిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలకు అవకాశాలను అందిస్తుందన్నారు. మీ విజయ గాథలను చూడటం, తెలుసుకోవడం వల్ల ఎంతో మంది పిల్లలు స్ఫూర్తిని పొందాలన్నారు.
ఈ సందర్భంగా సినీ నటి రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఆ సంకల్పంతోనే ఆదిత్యా మెహతా ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఇది పారా-స్పోర్ట్స్, పారా-అథ్లెట్లను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. బాలికలు సాధించిన విజయాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానన్నారు. ఇటీవల పోటీలలో అద్భుతమైన విజయం కృషికి నిదర్శనమన్నారు. ఈ యువ క్రీడాకారులు అడ్డంకులను అధిగమించి.. పారా-స్పోర్ట్స్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడం గర్వంగా ఉందన్నారు. ఫౌండేషన్ అనేకమంది జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. ఏడు వేల మందికి పైగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, పెద్దలకు పారా-స్పోర్ట్స్‌లో స్క్రీనింగ్, కౌన్సెలింగ్, శిక్షణ ఇచ్చామన్నారు. ఇది అంత సులభం కాదన్నారు. మాకు మరింత మద్దతు అవసరమన్నారు. ఏఎంఎఫ్ అథ్లెట్లలో జ్యోతి, అర్షద్ రికార్డులను బద్దలు కొట్టారని, పారిస్‌లో జరిగే పారా-ఒలింపిక్స్‌కు ఎంపికైన మొదటి భారతీయులు వీరేనని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, ఫౌండర్ ఆదిత్య మెహతా మాట్లాడుతూ పారాలింపిక్స్‌లో మన దేశానికి 100కి పైగా పతకాలు సాధించడమే లక్ష్యమన్నారు. ఈ శిబిరం ద్వారా యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028 లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సామర్థ్యాలను గుర్తించడం, పెంపొందించడం ఈ ప్రోగ్రామ్ ధ్యేయమన్నారు. వ్యక్తిగత వైకల్యం స్థాయిలు, బలాల ఆధారంగా నిర్దిష్ట పారాస్పోర్ట్‌లుగా వర్గీకరిస్తుందని తెలిపారు. 22 పారాస్పోర్ట్‌ల కోసం కౌన్సెలింగ్ చేయబడతారన్నారు. నిర్మాణాత్మక శిక్షణా సెషన్‌లు, ప్రతిభను వెలికి తీయడం, పారాస్పోర్ట్స్‌లో రాణించేలా పిల్లలను ప్రేరేపించనున్నామని తెలిపారు.

## జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తామనడం సమంజసం కాదు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తామనడం సమంజసం కాదని, ఈ విధానాన్ని బిజెపి పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి లు తెలిపారు. శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తే రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. 21 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో విలీనం చేయడం తగదని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రాబల్యం కొనసాగడానికి ఈ విస్తరణకు పూనుకున్నట్లుగా ఉందని వారు ఆరోపించారు. ఈ విధానంతో హైదరాబాద్ చుట్టూ ఉన్న మల్కాజిగిరి, మేడ్చల్ జిల్లాలలో అభివృద్ధి కుంటుపడుతుందని వారు వాపోయారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని వెల్లడించారు. గతంలో కూడా జిహెచ్ఎంసి నీ ఏర్పాటు చేస్తున్నప్పుడు బిజెపి వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లీస్ ను కాపాడేందుకు ఈ పనికి పూనుకున్నట్లుగా అర్థ మవు తుందని అన్నారు. ఈ అనవసర ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మాను కోవాలని హెచ్చరించారు. గతంలో జిహెచ్ఎంసిని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాదును అభివృద్ధి చేసినట్లుగా గొప్పలు చెబుతున్న విషయం అందరికీ తెలుసునని చెప్పారు. ఈ విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ధ్వజమెత్తారు. ఈ విస్తరణ విధానాన్ని మానుకొని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. లీగల్గా సైతం ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు విగ్నేశ్వర్, యువ మోర్చా నాయకులు పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న నారాయణ సేవా సంస్థాన్ వారి ఉచిత కృత్రిమ అవయవాల ఫిట్‌మెంట్ క్యాంప్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 16న ఉచిత లింబ్ మరియు కాలిఫర్స్ ఫిట్మెంట్ క్యాంపు నిర్వహిస్తున్నామని సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబాసియా వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవన్లో సంస్థాన్ సభ్యులు అల్కా చౌదరి, ఉత్తమ్ జైన్, జస్మత్ భాయ్ పటేల్ తో కలిసి ఆయన మాట్లాడారు... గడిచిన ఫిబ్రవరి 4న కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్ లో లింబ్ మెజర్మెంట్ క్యాంపు నిర్వహించగా 1500 మంది హాజరయ్యారని తెలిపారు. వీరిలో 800 మందికి ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్లను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ క్యాంపు కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు . దాదాపు రూ. 30 వేల విలువచేసే ఒక్కో అవయవాన్ని తాము ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 15 ఇతర స్వచ్ఛంద సంస్థలు సైతం తమతో కలిసి పాల్గొంటున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర గవర్నర్, రవాణా మంత్రి ,ఎంపి, ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్లుగా తెలిపారు. కనుక ఈ ఉచిత కృత్రిమ అవయవాల క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. క్యాంపుకు సంబంధించిన వాల్ పోస్టర్ను ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

# పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్. బక్కి వెంకటయ్య



భూంపల్లి - అక్బర్ పేట , మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం రోజున పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ముందుగా నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులతో వారి తల్లిదండ్రులతో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత కొద్దీ సంవత్సరాలుగా పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధతో స్కూల్ రూపురేఖలు మార్చడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ అవసరం వచ్చిన ముందుకు వచ్చి వారికి సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు నోట్ బుక్స్ ఇప్పియలని కోరగా దానికి వెంకటయ్య స్పందిస్తూ వారం రోజులలో స్కూల్లో ఉన్న విద్యార్థులందరికి తానే స్వయంగా నోట్ బుక్స్ అందిస్తానని మాట ఇచ్చారు.గ్రామంలో ప్రతిఒక్కరు తమ పార్టీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులని కోరారు.పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ వారు వచ్చిన తరువాత విద్యార్థులలో మంచి మార్పు వచ్చిందన్నారు.పాఠశాలకు ఎటువంటి అవసరం ఉన్న తాను సహాయపడతానని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి అని ప్రధానోపాధ్యాయులు కిషన్ కి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో యం ఎన్ ఓ ఆంజగౌడ్,జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాద్యాయులు బృందం ఎర్త్ పౌండేషన్ వారు అంగనివాడి టీచర్లు బస్వరాని,భులక్ష్మి,కవిత,కల్పన,మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ వార్డు సభ్యులు దోమకొండ నర్సింహులు మహిపాల్ అయితం శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన మధునాల శ్రీలత



సదాశివపేట జూన్ 14 తెలుగు ప్రభ : సంగారెడ్డి జిల్లా లోని సదాశివపేట పట్టణానికి చెందిన మధునాల శ్రీలత సమర్పించిన పరిశోధన పత్రాలకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈ.సి.ఈ.) విభాగం నుండి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టా సాధించారు. నిపుణుల బృందం సిఫారసు మేరకు గత మంగళవారం తేది 11-06-2024 నాడు ఆమె సమర్పించిన పరిశోధన సిద్ధాంత వ్యాసం ఎఫిసియెంట్ స్పెక్ట్రమ్ యుటిలైజేషన్ అండ్ ఛానల్ ఓవర్ హెడ్ మిటిగేషన్ ఇన్ ఎ కాగ్నిటివ్ రేడియో నెట్వర్క్ కుగాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించినది. పరిశోధనలో భాగంగా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఉపయోగించి, మొబైల్ నెట్వర్క్ లో ప్రస్తుత మరియు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు ఎమ్. శ్రీలత చేసిన పరిష్కారప్రతిపాదనలు ప్రపంచ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక ఉచిత స్కూపస్, స్ప్రింజెర్, ఈ.ఎస్.సి.ఐ మరియు ఎస్.సి.ఐ.ఈ. వంటి పరిశోధనా పత్రికలచే ప్రచురింపబడ్డాయి. ఎమ్. శ్రీలత తన పరిశోధనలను ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన సహ ఆచార్యురాలు డా. ఏ. భారతి మరియు మాజీ సహ ఆచార్యురాలు డా. హేమలత రాళ్ళపల్లి గార్ల పర్యవేక్షణలో చేయటం జరిగింది.

# విద్యా సదస్సును విజయవంతం చేయాలి

## టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి ర్యాకం మల్లేశం



అక్బర్ పేట- భూంపల్లి , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ పిలుపునిచ్చారు.జిల్లా కౌన్సిలర్ అందె రాంచంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ భూంపల్లిలో విద్యా సదస్సు కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదిన ఆదివారం గజ్వేల్ మహతి ఆడిటోరియంలో టీపిటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో “సంక్షేమంలో సామాజిక విలువలు” అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం “విద్యారంగ సంక్షోభం -కర్తవ్యాలు” అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి , ఆటపాటచిమాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క లు వక్తలుగా ప్రసంగిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు,సాహిత్య అభిమానులు హాజరై సదస్సు ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్ ఉపాధ్యాయులు భాగ్యమ్మ,దయాసాగర్,వినయ్,ప్రకాష్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## చైర్ పర్సన్ స్వరూప రాణి




చేర్యాల , మేజర్ న్యూస్ : వర్షాకాలంలో ఎలాంటి అంటు వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప రాణి అన్నారు.శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాదారణ సమావేశంలో పలు సమస్యలపై చర్చించి తీర్మానించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. వాహనాల రిపేర్ ,నీటి సరఫరా సరఫరా గురించి , కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల గురించి, పేపర్ ప్రకటనల బిల్లు చెల్లించుట గురించి, నివాస యోగ ప్లాట్ లను వ్యాపార యోగ్యమైన వాటిగా మార్చుటకు అనుమతుల పై సుదీర్ఘంగా చర్చించారు .2024 2025 ఆమోదించిన బడ్జెట్ పై కొన్ని అంశాలు ఆమోదం తీసుకోవడం జరిగింది. డిమాండ్ నోటీసుల ప్రింటింగ్ కొరకు అనుమతి తీసుకోవడం, సీసీ రోడ్లు, సిసి కల్వర్టులు సిసి డ్రైన్ల మరమ్మత్తు గురించి అనుమతులు తీసుకోవడం జరిగింది. బతుకమ్మ చెరువు దగ్గర మరమ త్తు పనులు చేయుటకై అనుమతి తీసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో వైస్ చైర్పర్సన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్లు చెవిటి లింగం , మంగోలి చంటి , ఆడేపు నరేందర్ , యాట కనకవ్వ ,జుబేదా ఖాతూన్ , ఉడుముల ఇన్నమ్మ , ముత్యాల తార , తుమ్మలపల్లి లీలా , పచ్చిమట్ల సతీష్ గౌడ్ , కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి , అంజనా దేవి అధికారులు మునిసిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య , మేనేజర్ ప్రభాకర్ ,ఏ ఈ ఈ శ్రీకాంత్ , కరెంటు ఏ ఈ తబ్రేజ్ , సీనియర్ అసిస్టెంట్ కృష్ణ తో పాటు మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలం కేంద్రంలో 9వ అంగన్వాడీ సెంటర్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్య అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్నామని అన్నారు 3 సంవత్సరాల పైబడినటువంటి చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.. సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు పలకలపై అక్షరాలను దిద్దుతూ అక్షరాభ్యాసం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పాలు గుడ్లు పౌష్టికాహారం తో పాటు కేంద్రాలలో పిల్లలకు ప్రత్యేకంగా ఆటపాటలతో విద్యాభ్యాసాలు అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సరళ టీ సరూప చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



అక్బర్ పేట - భూనీపల్లి, మేజర్ న్యూస్ : బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాబ్యాసనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ర్యాకం మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన గుణాత్మకమైన విద్య సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులకు అన్ని రకాల ఆటపాటలతో స్వేచ్ఛ పూరిత వాతావరణంలో సాంస్కృతి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మూస లక్ష్మి ఉపాధ్యాయులు వెంకట్రాజ్యం ,రామచంద్రం ,బాలకృష్ణ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా సదస్సును జయప్రదం చేయండి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి



రాయపోల్, మేజర్ న్యూస్ : టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సు విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు రాయపోల్లో మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక "ఉపాధ్యాయ దర్శిని" ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు గారి ఉద్యోగ విరమణ సందర్భంగా టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో "సంక్షోభంలో సామాజిక విలువలు" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం గారు, "విద్యారంగ సంక్షోభం -కర్తవ్యాలు" అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి గారు, ఆటపాటచిమాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క గారలు వక్తలుగా ప్రసంగిస్తారన్నారు కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు,సాహిత్య అభిమానులు హాజరై విద్యా సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు రాములు గౌడ్ , నరసింహులు గౌడ్, మెట్టయ్య, సుగుణాకర్ రెడ్డి వరప్రసాద్ శ్రీనివాస్, యాదయ్య రాజకుమార్ ,కనకయ్య, స్వామి స్వరూప, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే ఫేక్ కాల్స్‌తో జాగ్రత్త ఉండాలి

## పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : ఫెడెక్స్ కొరియర్ ఇతర కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్లు డ్రగ్స్ ఉన్నాయని పార్సల్స్ వచ్చాయని ఢిల్లీ నార్కోటిక్, ముంబై నార్కోటిక్ పోలీసులమని యూనిఫాంలో వీడియో కాల్ చేస్తారు. డబ్బులు పంపించకపోతే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని బెదిరింపులకు గురిచేస్తారు. వారి బెదిరింపులకు భయపడి ఎవరు కూడా డబ్బులు పంపించి మోసపోవద్దంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ పోలిస్ కమిషనర్ అనురాధ శుక్రవారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ఫెడెక్స్ ఇతర కొరియర్ల పేరుతో ఏవైనా కాల్స్ వస్తే వెంటనే సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఫెడెక్స్ కొరియర్ ఇతర కొరియర్ కంపెనీలకు చెందినవారు మీరు ఎవరైనా ఆన్లైన్లో ఆర్డర్ చేస్తే మీ ఇంటికి వచ్చి మీ వివరాలు కనుక్కొని మీరు పెట్టిన ఆర్డర్ ఏమిటి అని తెలుసుకొని అప్పుడు మీరు నిర్ధారించిన తర్వాతనే మీ పార్సల్ మీ చేతికి నేరుగా సంబంధిత కొరియర్ అబ్బాయిలు వచ్చి మీకు అందజేస్తారనీ అన్నారు.

# చేర్యాల మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలి

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య.. ఏ ఐ ఎస్ ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్




చేర్యాల, మేజర్ న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల మండల విద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ శుక్రవారం రోజున డిమాండ్ చేశారు విద్యా సంవత్సరం ప్రారంభమైన కనీసం కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఫోన్ ద్వారా ఎంఈఓ తో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారనీటూ మండిపడ్డారు.విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న తప్పుడు సమధానం చెప్తున్నా మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాసేపు ఏం ఈ ఓ కార్యాలయం ముందు కూర్చుండి నిరసన వ్యక్తం చేశారు.
చేర్యాల లో కనీస అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్న కనీసం పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరించడం సరియైన పద్ధతి కాదని ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాధికారి పై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.కనీసం కార్యాలయం లో సిబ్బంది కూడా లేరని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు చెట్ల సమ్మన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దుల సుమన్, చేర్యాల మండల నాయకులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు

# కంబాలపల్లి గ్రామంలో ఏఐజి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఏఐజి హాస్పిటల్ గచ్చిబౌలి వారు నిర్వహిస్తున్న ఉదరకోశ వ్యాధులకు సంబంధించి మెగా హెల్త్ క్యాంప్ కంబాలపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించడం జరిగినది. గత నాలుగు రోజుల నుండి ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని శుక్రవారం నాడు మాజీ గ్రామసర్పంచ్ శ్రీహరి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి క్యాంప్ ప్రారంభించడం జరిగినది. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో ఇండోస్కోప్, అల్ట్రా సౌండ్, రక్తపరిక్షలు, షుగర్, బీపీ, హైట్, వెట్ మొదలగు పరీక్షలు ఉచితంగా చేయడం జరిగినది. మందులు కూడ ఉచితంగా ఇవ్వడం జరిగనది. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ బస్వరాజ్, తాజామాజీ ఉపసర్పంచ్ సుభాష్, వార్డ్ సభ్యులు, యస్ఎంసి ఛైర్మన్ శేఖర్, గ్రామ పెద్దలు అంజిరెడ్డి, మల్లేశం, పాండు రేడియాలజిస్ట్ డాక్టర్ హర్షిణి రెడ్డి, ఎండోస్కోపీ డాక్టర్ దిగ్విజయ్, డాక్టర్ వినీత్, పంతం ప్రవళిక, సుధీర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ సాయి, రక్త సేకరణ రెహమాన్, నర్సులు కృష్ణవేణి, అఖిల మరియు ఏఐజి టీం సభ్యులు ఇంచార్జి సుబ్రహ్మణ్యం, ఎలక్ట్రీషియన్ రూపేష్, ఎండోస్కోపీ టెక్నీషియన్ చందు, వార్డ్ బాయ్స్ నితిన్, విజయ్ , నరేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామూహిక అక్షర అభ్యాసం



రాయపోల్: విద్యార్థులు చిన్ననాటి నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని కనుగుణంగా నడుచుకోవాలని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ చంద్రయ్య అన్నారు. శుక్రవారం రాయపోలు మండలం వడ్డేపల్లి, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో బోధన నిర్వహిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్, ఎంఎన్ఓ సత్యనారాయణరెడ్డి జెడ్పిహెచ్ఎస్ రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వేణు ఉపాధ్యాయులు విద్యాసాగర్,జీనత్, రమాదేవి, బాల్రెడ్డి, వంశీకృష్ణ, ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వసతి బోధన కలిగినా ప్రవేట్

# పాఠశాలల నుండి దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; 2024 - 25 సంవత్సరానికి గాను గిరిజన సంక్షేమ శాఖ నుండి కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద హాస్టల్ వసతి బోధన సదుపాయం కలిగిన ప్రైవేట్ పాఠశాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం చే గుర్తింపు పొందిన హాస్టల్ వసతి బోధన సదుపాయం కలిగిన ప్రవేట్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.కావున ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్/ యాజమాన్యం తమ పాఠశాల గుర్తింపు పత్రాలు పూర్తి వివరాలతో తేదీ:-15-07-2024 లోపు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం సంగారెడ్డి నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు.

# దరఖాస్తులకు ఆహ్వానీ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; . గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలకు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. ఫిరంగి తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలు మించరాదని పేర్కొన్నారు ఈనెల 30వ తేదీలోగా http//studycircle.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్, 6281766534 అన్ని పని దినంలో 10:00 గం,నుండి 5:00 గం, లోపు సంప్రదించాలని తెలిపారు.

# కూకట్‌పల్లిలో అప్రిలియా బైక్ షోరూం ప్రారంభోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పియాజియో మార్ప్యూ 2- వీలర్ బ్రాండ్ అప్రిలియా, వెప్పా, మోటో గుజ్జీలను రిటైల్ చేయడానికి మోటోప్లెక్స్ షోరూమ్ (ప్రీమియర్ ఆటోమొబైల్స్)ను హైదరాబాద్ కూకట్ పల్లిలో షో రూమ్ లో పియాజియో ఇండియా ఆవిష్కరించారు.కొత్త మోటోప్లెక్సీ షోరూమ్ 2-వీలర్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్- 2- వీటర్ మార్కెటింగ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అపూర్వ సైగల్ సమక్షంలో ఆవిష్కరించారు.

ప్రీమియం ఫాగిపిస్ స్టోర్ పియాజియో గ్రూప్ మార్ప్యూ 2 వీలర్ ఉత్పత్తులను అందిస్తుంది అని చెప్పారు. ఆపై లియా స్కూటర్, స్పోర్టీ బైక్ పోర్ట్ ఫోలియో, మోటో గుజ్జి ఎంపిక చేసిన సి బి యులను పూర్తిగా నిర్మించబడిన యూనిట్లు అలాగే కొనుగోలుదారులకు స్టైలిష్ విలాసవంతమైన వప్పా స్కూటర్లను అందిస్తుంది అని తెలిపారు. ఈ ప్రీమియమ్ షోరూమ్ ఆప్రిలియా పోర్ట్ పోలియో పూర్తి శ్రేణిని, ఎంపిక చేసిన మోలో గుజ్జి పోర్ట్ పోలియోను. వీటితోపాటుగా స్టైలిష్ వస్పా స్కూటర్లను అందిస్తుంది అని అన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన అనుభవం ద్వారా ప్రేక్షకులకు లీనమయ్యే బ్రాండ్ అనుభవాన్ని ఇది అందజేస్తుంది అని చెప్పారు. కార్యక్రమంలో అప్రిలియా, వెస్పా, మోటో గుజ్జి ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించడంతోపాటు నగరానికి చెందిన ఆప్రిలియా 5457 గర్వించదగిన యజమానులకు సరికొత్తగా వాటిని అందజేయడం జరిగింది అని అన్నారు. భారతదేశంలోని కస్టమర్లకు పియాజియో ఇండియా 2- వీలరీసిల్స్ మరియు విక్రయానంతర అనుభవాన్ని పెంపొందించడంలో ఈ చర్య కీలకమైన దశను సూచిస్తుంది అని చెప్పారు. అప్రిలియా 4 ప్యాక్టరీ ఇది కేవలం మోటార్ సైకిల్ కాదు ఇది ఒక బ్లాక్-ఫోకస్డ్ మెషిన్, అత్యుత్తమ వేగం కోసం సూక్ష్మంగా రూపొందించబడింది అని అన్నారు.

# హైదరాబాద్‌లోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ఫైనల్స్ జరగనున్నాయి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ సహకారంతో, జూన్ 14వ తేదీన హైదరాబాద్లోని సౌత్ జోన్తో ప్రారంభమయ్యే కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ప్రారంభ దశతో ప్రారంభమైంది. ఈ అత్యాధునిక ఓపెన్ బాస్కెట్బాల్ టోర్నమెంట్, భారతదేశంలోని యూనివర్సిటీ/కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది, యువ ప్రతిభను పెంపొందించడం మరియు ఔత్సాహిక బాస్కెట్బాల్ క్రీడాకారులు వృాఎత్తిపరమైన దశకు వెళ్లేందుకు నిర్మాణాత్మక మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. యూనివర్శిటీ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు ఉన్నత స్థాయిలో పోటీ పడేందుకు వేదికను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ భారతదేశంలో అట్టడుగు స్థాయిలో బాస్కెట్బాల్ను ప్రోత్సహించే మా మిషన్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అథ్లెట్లందరికీ ఆతిథ్యం ఇవ్వడం మాకు సంతోషంగా ఉంది. విభిన్న ప్రతిభ కలిగిన సౌత్ జోన్, వృాఎత్తిపరమైన కీర్తిని లక్ష్యంగా చేసుకుంటుంది - ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ యొక్క సి. ఈ .వో సన్నీ భండార్కర్ అన్నారు. దేశవ్యాప్తంగా 180 బాలుర జట్లు మరియు 60 బాలికల జట్లు నమోదు చేసుకోవడంతో కాలేజియేట్ స్లామ్ షోడౌన్కు అద్భుతమైన స్పందన వచ్చింది. భారతదేశ యువతలో బాస్కెట్బాల్ పట్ల పెరుగుతున్న ఆసక్తి మరియు ఉత్సాహాన్ని ఇది నిజంగా నిర్వచిస్తుంది. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ నాలుగు జోన్లుగా విభజించబడింది: నార్త్, సౌత్, ఈస్ట్ మరియు వెస్ట్, పోటీలు పురుష మరియు స్త్రీ విభాగాల్లో నిర్వహించబడతాయి. ఒక జోన్లో ఓపెన్ టీమ్లను ఏర్పాటు చేయవచ్చు, బహుళ విశ్వవిద్యాలయాల ఆటగాళ్లు ఏకం కావడానికి మరియు కలిసి పోటీ చేయడానికి వీలు కల్పిస్తుంది. జోనల్ ఛాంపియన్షిప్ల జాతీయ ఛాంపియన్షిప్లో ముగుస్తాయి, ఇక్కడ ప్రతి జోన్ నుండి విజేతలు అంతిమ టైటిల్ కోసం పోరాడుతారు. హైదరాబాద్లోని డ్రీమ్ బాస్కెట్బాల్ అకాడమీలో సౌత్ జోన్ లెగ్ నిన్న ప్రారంభమైంది, ఇందులో 32 పురుషుల జట్లు మరియు 16 మహిళల జట్లు పాల్గొన్నాయి.

# ఏఐ వాహనం కోసం ఫ్యూచరిస్టిక్ టైర్ల ఆవిష్కరణ కు ' కల్కి 2898 ఏడి' తో భాగస్వామ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, ప్రభాస్ నటించిన ' కల్కి 2898 ఏడి' సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం ' బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృాఎద్ధి చేయడానికి మరి ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు (సిఈఎటీ) స్పెషాలిటీ ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సియట్ యొక్క అత్యాధునిక సాంకేతికతను వెల్లడిస్తుంది. మొబిలిటీ యొక్క భవిష్యత్తును ముందుకు నడపడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ' కల్కి 2898 ఏడి'. ఈ చిత్రంలో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్ మరియు కమల్ హాసన్ సహా ఆకట్టుకునే తారాగణం ఉంది. ఈ చిత్రంలో ఏఐ సాంకేతికత తో నడిచే కారు, బుజ్జి. భవిష్యత్ తరవు డిజైన్ , ఆవిష్కరణలను సూచిస్తుంది. ఈ వాహనం వలె అధునాతనమైన టైర్లు దీనికి అవసరం.(సిఈఏటి) స్పెషాలిటీ ' బ్లాక్ పాంథర్' చిత్రం కోసం వాహనాల ను రూపొందించిన హాలీవుడ్కు చెందిన హైసు వాంగ్ రూపొందించిన 'బుజ్జి' ఆటోమోటివ్ డిజైన్ సాంకేతికత యొక్క భవిష్యత్తు కు ప్రతీకగా నిలుస్తుంది. వాంగ్ డిజైన్కు జీవం పోసే కదులుతున్న కారును చిత్ర నిర్మాతలు కోరుకున్నారు. స్పెషాలిటీ ఈ సవాలును అధిగమించింది. ఈ అద్భుతమైన వాహనాన్ని సమగ్రం చేస్తూ ,అత్యాధునిక టైర్లను రూపొందించింది.చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమిత్ తోలానీ మాట్లాడుతూ కల్కి 2898 ఏడి కోసం బుజ్జితో భాగస్వామ్యం చేసుకోవటం మాకు ఒక అద్భుతమైన అవకాశం అందించింది. ఇది మా సరిహద్దులను అధిగమించడానికి ,కొత్త సాంకేతికతలు , వస్తువులను అన్వేషించడానికి వీలు కల్పించింది. ద్యుతిమాన్ ఛటర్జీ తో పాటుగా అతని ఆర్ అండ్ డి బృాఎందం ఈ విజన్కు జీవం పోసింది, వారి సృాఎజనాత్మకత ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. టైర్ల ఆవిష్కరణ లో భవిష్యత్ కోసం వేదికను ఈ ప్రాజెక్ట్ అందిస్తుంది. మా బృాఎందం మా టైర్లు నిజంగా ఉత్సాహవంతులు కోసం రూపొందించబడ్డాయని అన్నారు. స్పెషాలిటీ లో ఆర్ అండ్ డి హెడ్, ద్యుతిమాన్ ఛటర్జీ మాట్లాడుతూబుజ్జి కోసం టైర్లను సృాఎష్టించడం ఒక స్ఫూర్తిదాయకమైనప్పటికీ కష్టం తో కూడిన పని. కొత్త




సాంకేతికతలు మెటీరియల్ లను పరీక్షించడానికి ఇది మాకు ఒక ప్రత్యేకమైన వేదికను అందించింది. అత్యుత్తమ ఓటిఆర్ టైర్ లను అభివృాఎద్ధి చేయడంలో స్పెషాలిటీ ఇప్పటికే ప్రసిద్ధి చెందింది.ఈ ప్రాజెక్ట్ మా ప్రమాణాలను మరింత మెరుగుపర్చడానికి తోడ్పడిందని అన్నారు. సృాఎజనాత్మకత మరియు ఖచ్చితమైన ఇంజనీరింగ్ను కలిగిన ఒక మనోహరమైన ప్రయాణం, బుజ్జి టైర్ల అభివృాఎద్ధి. ఈ ప్రక్రియ మేధోమథన కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సమయంలో డిజైనర్లు, ఇంజనీర్లు, మెటీరియల్ శాస్త్రవేత్తలు పలు డిజైన్ లను చేయడానికి సహకరించారు.బుజ్జి యొక్క భవిష్యత్తు రూపాన్ని సామర్థ్యాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ బృాఎందం మెటీరియల్స్, టెక్నాలజీలు సౌందర్యం గురించి విస్తృాఎతమైన చర్చలు జరిపింది. ఈ సెషన్లు వారి ఆలోచనలకు జీవం పోసాయి. ఈ ప్రాజెక్ట్ లో ప్రధాన ఆకర్షణగా ఇంజనీరింగ్ నైపుణ్యం నిలుస్తుంది. టైర్లు అధిక వెడల్పు ప్రత్యేక యాస్పెక్ట్ రేషియో 30ని కలిగి ఉంటాయి, ఇది అత్యుత్తమ పనితీరు టార్కు నిర్ధారిస్తుంది. అదనంగా, టైర్లు 4 టన్నుల వరకు ఆకట్టుకునే లోడ్-బేరింగ్ కెపాసిటీని కలిగి ఉంటాయి. ఇవి అత్యంత మన్నికైనవి. బుజ్జి యొక్క బలమైన నిర్మాణాన్ని సమర్థించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సెట్ సహకారం టైర్ టెక్నాలజీలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పింది, ఆవిష్కరణ శ్రేష్ఠత పట్ల కంపెనీ నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఆఫ్-ది-రోడ్ టైర్లకు పేరుగాంచిన స్పెషాలిటీ దాని పరిశ్రమ నైపుణ్యం నిరూపితమైన ట్రాక్ రికార్డ్ కారణంగా ఈ ఫ్యూచరిస్టిక్ టైర్లను అందించడానికి మొదటి ఎంపికగా నిలిచింది. ఆవిష్కరణల వారసత్వం ముందస్తు ఆలోచనా విధానంతో, తదుపరి ఆటోమోటివ్ ఎక్సలెన్స్ యుగంకు నాయకత్వం వహించటానికి సెట్ సిద్ధంగా ఉంది. బుజ్జి కల్కి 2898 ఏడి తో ప్రయాణం ఈ మార్గాన్ని ప్రకాశవంతం చేసింది.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జింకానా మహిళ పవర్ లిఫ్టర్‌లకు పతకాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జింఖానా కు చెందిన మహిళా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు 7 నుండి 10 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోచ్ హేమలత ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్, మహిళా క్రీడాకారుల పతకాలను సాధించారు. తేజస్వి, అనుష్క, షణ్ముఖ, బంగారు పతకాలు, భవిష్య వెండి పతకాలను సాధించారు.



# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సుగంధిని



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జలమండలి జనరల్ మేనేజర్ ఏజే సుగంధిని.. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆమెకు అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జి. నిర్మల ధ్రువపత్రం అందజేశారు. సభ్యులంతా.. ఆమెను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వచ్చే మూడేళ్ల కాలానికి ఆమె ఈ పదవిలో కొనసాగనున్నట్లు వెల్లడించారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో క్రాంతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న రూ.21 లక్షల జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో మరియు కాలనీ వాసులతో కలిసి శుక్రవారం పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని నాణ్యతతో కూడిన రోడ్లు, డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృాఎద్ధి చేసుకోగలిగాం అని అలాగే కాంట్రాక్టర్ కి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నాణ్యత పరిమాణాలలో ఏమాత్రం తగ్గకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఆనంద్, కాలనీవాసులు నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, జనార్ధన్, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకట్ రమణ, జంగయ్య, సత్యనారాయణ, కృాఎష్ణ రెడ్డి, యాదగిరి, సాయి కిరణ్, చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల లక్ష్మి విహార్‌లో మహిళా దారుణ హత్య గొంతుకోసి హత్య చేసిన ఆటోడ్రైవర్

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన ఘటన సంచలనం సృాఎష్టించింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మి విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. కాగా లక్ష్మి స్థానిక అపర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. .శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ ఆటో నడుపుతూనే ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఇటీవల విజయలక్ష్మి తమ్ముడు తీసుకున్న అప్పు విషయంలో గొడవ జరిగినట్లు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం. అయితే శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ విజయలక్ష్మి ఇంటికి వెళ్ళి కత్తి తీసుకొని గొంతు కోయగా అక్కడికక్కడే మృాఎతి చెందింది. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న క్లూస్ టీం, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కేంద్ర మంత్రిగా ఢిల్లీ లో బాధ్యతలు చేపట్టిన జి.కిషన్ రెడ్డి ని ఢిల్లీ లొ కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిధి కౌలన్ సత్యనారాయణ, ఇతర బీకేపీ నాయకులు తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# ఇకనుండి 24 గంటలు ఫిర్యాదుల పరిష్కారానికి జలమండలి సిద్ధం

● జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి వెల్లడి ● ఫిర్యాదుల పరిష్కారానికి సిబ్బంది మూడు షిఫ్ట్ లో పనిచేస్తారు

● మినీ ఎయిర్ టేక్ మిషన్ వెహికల్స్, జెట్టింగ్ మిషన్లు ఇకనుంచి రాత్ర వేళల్లో కూడా పనిచేస్తాయి

● ఫిర్యాదులకు సంప్రదించాల్సిన నెంబరు 155315



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):వర్షాకాలంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని ఏర్పాట్లూ చేసినట్లు ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ముందస్తు చర్యలు కూడా చేపట్టామన్నారు. వచ్చే సోమవారం నుంచి జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ జీఎం కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తామన్నారు. రేపట్నుంచి డయల్ యువర్ ఎండీ కార్యక్రమాన్ని కూడా పునః ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి 15 రోజులకోసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లోనూ వినియోగదారులు.. తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, బిల్లింగ్, రెవెన్యూ, ఇతర సమస్యల ఫిర్యాదులపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. త్వరలోనే మీట్ యువర్ ఎండీ కూడా నిర్వహిస్తామని.. దీని ద్వారా వినియోగదారులు నేరుగా తనను కలిసి సమస్యలు చెప్పవచ్చన్నారు. వర్షాకాలంలో వినియోగ దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు, పర్యవేక్షించేందుకు జలమండలి కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలూ పనిచేస్తోందన్నారు. దీని కోసం 3 షిఫ్టుల్లో సిబ్బంది పని చేస్తారని వివరించారు. పరిస్థితులను పర్యవేక్షించడానికి జీహెచ్ఎంసీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో జలమండలి తరఫు నుంచి సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారన్నారు. అంతే కాకుండా.. జీహెచ్ఎంసీ, పోలీసు శాఖతో పనులు సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేకంగా ముగ్గురు అధికారుల్ని నియమించినట్లు తెలిపారు. రహదారులపై ఉన్న మ్యాన్ హోళ్లు, డీప్ మ్యాన్ హోళ్లను సులభంగా గుర్తించే విధంగా.. వాటికి ఎరుపు రంగు వేశామని తెలిపారు. అంతే కాకుండా.. డీప్ మ్యాన్ హోల్ ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జలమండలి అన్ని ఓ అండ్ ఎం డివిజన్లకు.. ప్రస్తుతం ఉన్నవి కాకుండా.. అదనపు మినీ ఎయిర్ టెక్ మిషన్, జెట్టింగ్ మిషన్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఇవి సాధారణ సమయాల్లో కాకుండా.. అదనపు, రాత్ర వేళల్లోనూ పని చేస్తాయన్నారు. మేనేజర్ మొదలు కొని జనరల్ మేనేజర్ వరకు అధికారులు.. వాటర్ లాగింగ్ పాయింట్లను రోజూ సందర్శిస్తారని చెప్పారు. కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతోపాటు.. వాటిని యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. వర్షాకాలం కోసం జలమండలి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ) బృందాల్ని రంగంలోకి దింపింది. ఈ బృందాలు.. 3 షిఫ్టులు, 24 గంటలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయి. జీహెచ్ఎంసీ కోర్ సిటీతో పాటు శివార్లలోనూ బృందాలు పర్యటిస్తాయి.

## ప్రపంచ రక్తదాన దినోత్సవంను పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి-డా.జె.వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని జిల్లా వైద్య ఆండ్ ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా ఆయన రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదాతల పేర్లను నమోదు చేసుకుని తరచుగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్తనిధిని ఏర్పాటు చేసుకుని అవసరమైన వారికి రక్తాన్ని సకాలంలో అందించి, ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ శిబిరంలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. కార్యాలయ అధికార,సిబ్బంది,జిల్లా లెప్రసీ విభాగం వైద్యులు, సిబ్బంది, మలేరియా సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది,ఇతరులు మొత్తం 51 మంది పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మలేరియా అడిషనల్ డైరెక్టర్ డా. అమర్‌సింగ్ రక్తదాన శిబిరాన్ని సందర్శించి,రక్తదానంచేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించి,రక్తదానం చేయడానికి ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా నారాయణగూడలోని వైద్యులు,సిబ్బంది రక్తాన్న సేకరించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. అనురాధ, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ కుమార్, ఉప మాస్ మీడియా అధికారి జి. వేంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగర్‌కాలనీలో టి.డి.పి. కూటమి ప్రమాణ స్వీకారం వేడుకలు నిర్వహించిన సి.ఆర్.స్వరూపారాణి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాలుగవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారం,టి.డి.పి.కూటమి మంత్రులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయనగర్‌కాలనీలో టి.డి.పి. గ్రేటర్ మహిళా సీనియర్ నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పెద్ద ఏత్తున రోడ్డుమీద టపాసులు కాల్చి, అందరికి మిఠాయిలు తినిపించారు. అనంత ´రం స్వరూపారాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఐదేళ్ళపాటు పరిపాలించిన సైకో జగన్ పాలనకు అంతం చేసి,యావత్తు దేశంలోనే సరికొత్త చరిత్రను సృష్టించారని ఆమె చెప్పారు. 175సీట్లలో టి.డి.పి. కూటమి ఏకంగా 164 సీట్లను కైవసం చేసుకుని,సైకో జగన్‌కు ప్రతిపక్ష హోదాకూడ దక్కకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సరికొత్త తీర్పును ఇచ్చి,జగన్‌కు చుక్కలు చూపించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సైకో జగన్ పాలనపట్ల ఎంతో విసిగిపోయి,నియంత పాలనను అంతం చేసేందుకు రాష్ట్ర ప్రజలందరు ఏకమై జగన్ పాలనను ఓటు అనే సిరాతో అంతం చే సి,రాజకీయ రంగంలో సరికొత్త రికార్డును సృష్టించారని ఆమె చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు ఏకమై వైసిపి పార్టీకి గుణపాఠం నేర్పిన ఘనత రాష్ట్ర ప్రజలందరిదని ఆమె తెలిపారు.

# ఈ. ఎమ్. ఈ సెయిలింగ్ రెగట్టా కార్ప్స్ ముగింపోత్సవం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : కార్ప్స్ ఆఫ్ ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ రెగట్టా ఒక అద్భుతమైన పోటీ, ఈ పోటీల ముగింపుకు గుర్తుగా బహుమతి ప్రధానోత్సమ్ తో శుక్రవారం ముగిసాయ్.. మేజర్ జనరల్ అజయ్ శర్మ, డిప్యూటీ కమాండెంట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎమ్. సి. ఈ. ఎమ్ ఈ.,వైస్ కమోడోర్ ఈ. ఎమ్. ఈ సెయిలింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేజర్ క్లాస్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (ఎల్. సి. ఏ ) గౌరవనీయులసమక్షంలో బహుమతి పంపిణీ కార్యక్రమం జరిగింది.

అతను రెగట్టా అంతటా ప్రదర్శించబడిన క్రీడాస్ఫూర్తి, అంకిత భావాన్ని హైలైట్ చేస్తూ, పాల్గొనే వారందరి కృషి, నైపుణ్యాలను మెచ్చుకున్నాడు. సెయిలింగ్ను ఒక క్రీడగా ప్రోత్సహించడంలో, నావికుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించడంలో ఇటువంటి సంఘటనల ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.భారత సైన్యంలోని వివిధ విభాగాల నుండి నావికుల భాగస్వామ్యాన్ని రెగట్టా చూసింది, అసాధారణమైన ప్రతిభను మరియు పోటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. ఈ ఈవెంట్ అనుభవజ్ఞులైన నావికులకు పోటీ చేయడానికి వేదికను అందించడమే కాకుండా కొత్తవారిని వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రోత్సహించింది. అదనంగా, ఈ రెగట్టాలో పాల్గొనేవారు రాబోయే వై ఏ. ఐ హైదరాబాద్ సెయిలింగ్ వీక్, ప్రతిష్టాత్మక జాతీయ ఈవెంట్లో పాల్గొంటారు. ఆర్మీ జట్టుకు భారత జట్టుకు ఎంపిక చేయడానికి ఈ ఈవెంట్లో ప్రదర్శన చాలా కీలకం. ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ అటువంటి ఈవెంట్లను నిర్వహించడానికి, మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది, భారతదేశంలో సెయిలింగ్ యొక్క పెరుగుదల ప్రజాదరణకు దోహదం చేస్తుంది. రెగెట్టాను అద్భుతంగా విజయవంతం చేసినందుకు పాల్గొనేవారు, నిర్వాహకులు మద్దతుదారులందరికీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

# రక్తదాన శిబిరం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ రక్తదాతల దినోత్సవందినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వెంకటి జిల్లా వైద్యాధికారి 26వ సారి రక్తదానం చేసిసారు డాక్టర్ అనురాధ జిల్లా అదనపు వైద్యాధికారిని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినారు. డాక్టర్ జే వెంకటి జిల్లా వైద్యాధికారి, రక్తదాతలును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్స్ లను ఘనంగా సన్మానించారు ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాలకు తమ అమూల్య సేవలు అందిస్తున్న ఐపిఎం సిబ్బందిని అభినందించారు

# సమ్మోహనం



డాక్టర్.వట్టికోట యాదగిరి ఆచార్య శిష్యులు త్యాగరాయ గానసభ లో ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రామ్ అలరించింది. సమ్మోహనంగా సాగింది. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## హకీంపేట్‌లోని ప్రభుత్వ ఉర్దు మీడియం స్కూల్ విద్యార్థినులకు యూనిఫామ్-నోట్ బుక్స్‌ను అందజేసి కార్వాన్ ఎమ్మెల్యే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం హాకీంపేట్‌లోని చౌరాహ్ జీన్సీ ఉర్దు,ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా స్కూల్ యూనిఫామ్,నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హారూన్ ఫర్హాన్,మహ్మద్ నసీరుద్దీన్‌తోపాటు పాఠశాల హెచ్.ఎం.,టీచర్లు, మజ్లీస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఏం.పి.గడ్డం వంశీకృష్ణను సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విశాఖ ఇండస్ట్రీస్ ఎం.డి. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంపట్ల లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, విశాఖ ఇండస్ట్రీస్ నిర్దేశకులు జె.పి. రావులు ప్రత్యేకంగా వంశీ కృష్ణనుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.


# ప్రభుత్వ సంస్థల్లో నాణ్యమైన విద్య

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజన్ న్యూస్ ; ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం యాదవ్, మాధవి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న రాములు, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు , పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లల విద్యాఫీజుల్లో టీ.వై.జె.ఎఫ్ మొదటి విజయం..!



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసంలో ఆయా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో రాయితీ కల్పించాలని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశానుసారం ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్, పటాన్చెరు మండలం అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి, మరికొందరు టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి గత నాలుగు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా డి.ఈ.ఓ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అయితే డి.ఇ.ఓ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లల స్కూలు ఫీజుల విషయంలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపిన విషయం పాఠకులకు విధితమే అయితే శుక్రవారం సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు స్పందించి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ జర్నలిస్టుల పిల్లలకే కాకుండా జిల్లాలోని అన్ని జర్నలిస్ట్ యూనియన్ల పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఆయా పాఠశాలలను ఆదేశిస్తూ సర్కులర్ జారీ చేశారు. ఇందుకు టీ.వై.జె.ఎఫ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఇచ్చిన సర్కులర్ టీ.వై.జె.ఎఫ్ మొదటి విజయంగా భావిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

### గుట్కా అమ్మినా, రవాణా చేసినా,నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో తమ తమ షాప్స్ లో ఎవరైనా గానీ, పాన్ డబ్బా లలో గానీ గుట్కా అమ్మినా, నిల్వ చేసిన,రవాణా చేసినా కేసు లు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతుంది, అని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు మే నెల 24 తేదీ నుండి ప్రభుత్వం గుట్కా ను బ్యాన్ చేయడం జరిగింది. ఎక్కడైనా గుట్కా ను నిల్వ చేసినా,అమ్మినా పోలీస్ వారికి తెలియజేయగలరు అని తెలిపారు వారి వివరాలు గోప్యంగా ఉంచబడును అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు

# రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి

## సాదా సీదాగా మండల సర్వ సభ్య సమావేశం



మేజర్ న్యూస్,నంగునూర్:- ఖరీఫ్ సీజన్ కు ముందే రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయం తో పాటు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎంపీపీ జాప అరుణా దేవి తీర్మానం ప్రవేశ పెట్టగా ఎంపీటీసీ సభ్యులు ఆమోదం తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాప అరుణా దేవి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం సాదా సీదాగా జరిగింది.వ్యవసాయము, పశు పోషణ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, విద్యుత్తు శాఖ, మిషన్ భగీరథ, విద్యా శాఖ మంత్రి తమతమ నివేదిక లను చదివి వినిపించారు.మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరు అయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు తీర్మానించారు.గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సైతం సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరు కావడం ఎంటనీ ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రెవిన్యూ, అటవీ శాఖ, ఇరిగేషన్, ఆర్టీసీ,ఈజీఎస్,ఆర్ అండ్ బీ, ఉద్యానవన శాఖ, ఎక్సైజ్ శాఖ, మత్స్య,పట్టు పరిశ్రమ శాఖ అధికారులకు నోటీసులు పంపుతామని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుకా,సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ లు,కోఆప్షన్ సభ్యుడు రహీం పాషా, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు వ్యవసాయ పనులు ప్రారంభమైనది కాబట్టి ఉదయం త్వరగా వచ్చి పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి కూలి మస్టర్లలో సంతకాలు చేయాలని కూలీలకు సూచించారు. ప్రతి ఉపాధి కూలికి 300 రూపాయలు కూలి వచ్చే విధంగా కొలతలు ఇవ్వాలని తమ సిబ్బందికి సూచించారు. అనంతరం జాలపల్లి గ్రామంలో జరుగుతున్న మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ సర్వేలను తనిఖీ చేశారు. ప్రతి ఇంటింటికి నల్లాల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినుద్దీన్, లింగాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజు జాలపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఆమోదించిన కౌన్సిల్



జిన్నారం మేజర్ న్యూస్:పది అంశాలపై11 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం చైర్పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన తాత్కాలిక కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు 10 అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలో తయారుచేసి11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అనంతరం పలు వార్డులలో నెలకొన్న సమస్యలపై సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. రెండో వార్డ్ బీసీ కాలనీలో అన్ని వార్డుల మాదిరిగా సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని సభలో రెండవ వార్డ్ కౌన్సిలర్ వరాల గోపాలమ్మ కోరారు.అదేవిధంగా అంబేద్కర్ కాలనీ ఏ వార్డులోకి వస్తుందో అధికారులు తేల్చాలని స్పష్టం చేశారు అంబేద్కర్ కాలనీ విషయం పై ఎన్నిసార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కమిషనర్ ఎలాంటి స్పందించడం లేదని కౌన్సిలర్ గోపాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని కౌన్సిలర్ గోపాలమ్మ మీడియాకు తెలియజేశారు. ఒకటో వార్డ్ గాంధీ నగర్ లో విద్యుత్ స్తంభాలు ఇండ్ల సమీపంలోనే ఉండడంతో వాటిని కాస్త దూరంగా సరిచేయాలని వార్డు కౌన్సిలర్ చంద్రయ్య అధికారులను విజ్ఞప్తి చేశారు.

మిషన్ భగీరథ వాటర్ మున్సిపల్ ప్రజలకు త్వరలో అందించాలని,మున్సిపాలిటీలో తై బజార్ నిర్వహిస్తున్న వ్యక్తుల నుంచి రుసుమును వసూలు చేసి మునిసిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చాలని కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి,వి.హనుమంత్ రెడ్డి సభలో కోరారు. త్రాగునీరు, డ్రైనేజీ రోడ్లు తదితర మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, ఆర్వో శ్రీధర్, మున్సిపల్ మేనేజర్ నిర్మల రెడ్డి, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, టి పి ఓ పవన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.